క్లుప్తంగా

15 నుంచి క్రీడా పోటీలు

కేటీదొడ్డి: మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం ఈ నెల 15 నుంచి 17 వరకు మండల స్థాయి సీఎం కప్ 2023 క్రీడా పోటీలు నిర్వహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎంపీపీ మహ్మద్ అజార్ మోహీద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, పోటీలు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. 15 ఏళ్ల నుంచి అండర్ 36 ఏళ్ల పురుష, మహిళ క్రీడాకారులు పాల్గొనవచ్చని వివరించారు. ఆసక్తి గల వారు ఈ నెల 10వ తేదీలోగా మండల పరిషత్ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

8న సర్వసభ్య సమావేశం

కేటీదొడ్డి: మండల కేంద్రంలోని రైతువేదికలో ఈ నెల 8న ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మహ్మద్ అజార్ మోహిద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

లక్ష్మీచెన్నకేశవ స్వామి ఉత్సవాలు ప్రారంభం

రాజోళి: మండలంలోని పెద్ద ధన్వాడలో శుక్రవారం లక్ష్మీచెన్నకేశవ స్వామి కల్యాణ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవతా మూర్తులను పల్లకీలో ఊరేగించారు. రాత్రి నందికోల సేవ, అఖండ భజన నిర్వహించారు. శనివారం పంచామృతాభిషేకం, కల్యాణ మహోత్సవం, సాయంత్రం రథోత్సవం నిర్వహిస్తునట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. మిమిక్రీ, ఆర్కెస్ట్రా, వీరబ్రహ్మేంద్ర స్వామి వారి నాటక ప్రదర్శన, ట్రాక్టర్ రివర్స్ గేర్ పందెం, స్లోబైక్ రేస్ పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఘనంగా కారల్‌మార్క్స్ జయంతి

గద్వాల అర్బన్: జర్మనీ తత్వ, ఆర్థికవేత్త, సామాజిక వేత్త, విప్లవ సోషలిస్టు కారల్ మార్క్స్ 205వ జయంతిని సీపీఎం నాయకులు నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, నాయకులు వీవీ నర్సింహ్మ, వెంకటేష్, అంజి, శ్రీను, తిమ్మప్ప తదితరులు ఉన్నారు.

ఇంజమ్మవ్వ జాతర పోస్టర్ ఆవిష్కరణ

గట్టు: మండల పరిధిలోని ఇందువాసిలో వెలిసిన ఇంజమ్మవ్వ జాతరకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం మండల కేంద్రంలో రైతుబంధు మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో రామునాయుడు, బజారి, తిమ్మప్ప, రవి, తిమ్మప్ప, మహబూబ్, భాస్కర్, నవీన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో అర్చకుడి మృతి


నర్సింహమూర్తి (ఫైల్)

ఎర్రవల్లిచౌరస్తా: బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని కోదండరామస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు నర్సింహమూర్తి (53) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కర్నూల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఇరవై సంవత్సరాలుగా రామాలయం ప్రధాన అర్చకుడిగా పనిచేశారు. అర్చకుడి మృతిపై ఆలయ మేనేజర్ సురేందర్ రాజు, పాలక మండలి సభ్యులు, అర్చకులు సంతాపం తెలిపారు

కార్మికుల హక్కులు కాలరాయొద్దు



అమరచింత: మండలంలోని కొంకన్‌వానిపల్లిలో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీపీఎం అనుబంధ సంస్థ అయిన రైతు సంఘం ఆధ్వర్యంలో మే డే సంబురాలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్, రాఘవేంద్ర మాట్లాడుతూ నాడు పని గంటల కుదింపు కోసం యాజమాన్యంతో పోరాడి అసువులు బాసిన అమర కార్మికుల త్యాగాలను స్మరించుకుంటూ మేడే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాయడానికి కుట్రలు పన్నుతున్నాయని వీటిని సమర్థవంతంగా కార్మికులు కలిసికట్టుగా ఎదురించాలని కోరారు. కార్యక్రమంలో మహేష్, తరుణ్, మొగిలన్న, వెంకటేష్, అంజి, మల్లేష్, రాము, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు చర్యలేవి?

- అస్తవ్యస్తంగా డ్రెయినేజీలు
- రోడ్లపైనే మురుగు
- పట్టించుకోని అధికారులు


మురుగుతో మూసుకున్న పెద్ద డ్రెయినేజీ

గద్వాల: జిల్లా కేంద్రంలోని డ్రెయినేజీలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. దీంతో మురుగు రోడ్లపైనే ప్రవహిస్తోంది. ఇటీవల కురిసిన వర్షాలకు చెత్తాచెదారం రోడ్లపైనే దర్శనమిస్తోంది. అయినా అధికారుల్లో మాత్రం చలనం లేదు. ప్రమాదం జరిగితే గాని స్పందించరా అంటూ పలు కాలనీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తున్నా సంబంధిత అధికారులకు చీమకుట్టినట్లుగా కూడా లేదని పలువురు విమర్శిస్తున్నారు. తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి చేతులు దులుపుకోవడం తప్పా శాశ్వత పనులు చేపట్టాలని కోరుతున్నారు. జిల్లా కేంద్రంలోని పలు కాలనీలలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో ఇళ్లమధ్య మురుగు ప్రవహిస్తోందని దీంతో దుర్వాసన భరించలేకపోతున్నామని వాపోయారు. ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతోనే ప్రజలకు తిప్పలు తప్పడం లేదని విమర్శలు వినపిస్తున్నాయి.

తూతూ మంత్రంగా యాక్షన్ ప్లాన్...

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుగా పూర్తి చేయాల్సిన యాక్షన్ ప్లాన్ తూతూ మంత్రంగా చూపడుతున్నారు. పట్టణంలో రద్దీగా ఉండే ప్రాంతాలు, వాణిజ్య ప్రాంతాలలో దుకాణదారులు డ్రెయినేజీలను ఆక్రమించుకున్నా పట్టించుకోవడం లేదు. ఆక్రమణతో కాలువల్లో పూడిక తీసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. పట్టణ శివారులోని చాలా కాలనీల్లో ఖాళీ స్థలాలు తగిన డ్రెయినేజీ సదుపాయం లేక ఇప్పటికే చెరువులను తలపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో పరిస్థితి మరీ దుర్భరంగా మారనుంది. పారిశుద్ధ్యం అధ్వాన్నంగా మారకముందే ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పలు కాలనీలలో..

జిల్లా కేంద్రంలోని కుంటవీధి, నల్లకుంట, జివిలి వీధి, హౌసింగ్‌బోర్డు కాలనీలోని కొంతభాగం, సుంకులమ్మమెట్టు, తదితర కాలనీలతో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. పట్టణంలోని తుల్జారాం గుడి, కూరగాయల మార్కెట్, రథశాల పరిసర ప్రాంతాలు పారిశుద్ధ్యం లోపించింది.

ప్రణాళిక రూపొందిస్తున్నాం



డ్రెయినేజీలలో పేరుకపోయిన చెత్తను తొలగించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నాం. పూడికతీత తీసేందుకు డ్రైన్లు గుర్తించాం. కౌన్సిల్‌లో చర్చించి వాటిని మెరుగుపరుస్తాం. యంత్రాలను ఉపయోగించి పెద్ద డ్రైన్లలో పేరుకుపోయిన మురుగును తొలగిస్తాం. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపడుతున్నాం.

– నర్సింహ, కమిషనర్, గద్వాల

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ


ఇటిక్యాలలో చెక్కులను పంపిణీ చేస్తున్న అధికారులు

అయిజ: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎంపీపీ నాగేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. మొత్తం మొత్తం 94 మంది లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి, మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, సింగిల్‌విండో ప్రసిడెంట్ మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ రాఘవ ఆధ్వర్యంలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. వివిధ గ్రామాలకు చెందిన 69 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను తహసీల్దార్ సుబ్రమణ్యం అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐలు సుదర్శన్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

వంటావార్పుతో జేపీఎస్‌ల నిరసన


మద్దతు తెలుపుతున్న వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అతిఖుర్ రహ్మాన్

గద్వాల అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో జేపీఎస్‌లు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల పరిధిలోని ఆయా గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొని వంటవార్పు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగేళ్లుగా పంచాయతీ కార్యదర్శులుగా పని చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సమ్మెకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అతిఖుర్ రహ్మాన్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జేపీఎస్‌ల జిల్లా అధ్యక్షుడు రాధాగోపాల్, భరత్ నాయుడు, పాండు, మధుసూదన్ రెడ్డి, రమేష్, భాస్కర్ రెడ్డి, సరిత, శ్రీవాణి, రమ్య, హారిక, బసిరెడ్డి, ప్రవీణ్, నిరంజన్, పరమేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వరిసాగు వివరాలు నమోదు


వరిపంటను పరిశీలిస్తున్న ఏఈఓ

గట్టు : ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఆరగిద్ద ఏఈఓ తిరుమలేష్ శుక్రవారం పరిశీలించారు. ఆరగిద్ద గ్రామ శివారులో వరి పంటను పరిశీలించి రైతులతో వివరాలు తెలుసుకున్నారు. సాగు వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం ఏఈఓ మాట్లాడుతూ పంటల నష్టాన్ని అంచనా వేస్తునట్లు పేర్కొన్నారు. అకాలవర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని విన్నవించారు.

అధికారుల అలసత్వం సహించం


సర్పంచ్ మార్తమ్మ మృతికి సంతాపం తెలుపుతున్న సభ్యులు

రాజోళి: అధికారుల అలసత్వం సహించమని వైస్ ఎంపీపీ రేణుక అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను లేవనెత్తారు. కొందరు అధికారులు సమావేశాలకు కూడా రావడం లేదని సభ దృష్టికి తీసుకెళ్లారు. పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు, రెవెన్యూ విద్య సమస్యలను సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విన్నవించారు. అనంతరం వైస్ ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. హాజరుకాని అధికారుల వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో మృతి చెందిన పెద్ద ధన్వాడ సర్పంచ్ మార్తమ్మకు సభ్యులు నివాళులర్పించారు.ఏఓ చంద్రశేఖర్, సింగిల్‌విండో అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుగుణమ్మ, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు నిషాక్, ఎంపీడీఓ గోవిందురావు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల


అయిజలో కరపత్రాలను విడుదల చేస్తున్న నిర్వాహకులు

శాంతినగర్: మండలంలోని పైపాడులో స్వేరోస్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లాస్థాయి ఓపెన్ క్రికెట్, జూనియర్ కబడ్డీ టోర్నమెంట్‌కు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం నిర్వాహకులు స్వాములు, కరుణాకర్, అనీల్‌కుమార్‌లు విడుదల చేశారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ ఈ నెల 13న స్థానిక రవీంద్ర పాఠశాల మైదానంలో పోటీలు ప్రారంభించనునట్లు పేర్కొన్నారు. మొదటి బహుమతిగా రూ.40 వేలు, రెండో బహుమతి రూ.30 వేలు, మూడో బహుమతి రూ.20 వేలు, నాల్గో బహుమతి రూ.10 వేలు, ఐదో బహుమతిగా రూ.5 వేలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మహేష్, శివ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అయిజ: పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ సమీపంలో జిల్లా స్థాయి టోర్నమెంట్‌కు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం నిర్వాహకులు స్వాములు, కరుణాకర్ పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఆసక్తి గల జట్లు మే 12వ తేదీ లోపు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్వేరోస్ సభ్యులు పాల్గొన్నారు.

రామేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు


రామేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

రాజోళి: మండల కేంద్రంలోని తుంగభద్ర నది మధ్యలో వెలిసిన రామేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైశాఖ పౌర్ణమి సందర్భంగా రామేశ్వర స్వామికి ప్రత్యేకంగా అలంకరించారు. బెంగళూరు నుంచి వచ్చిన భక్తులు పుట్టిలో ప్రయాణించి ఆలయానికి చేరుకుని స్వామి శివలింగానికి అభిషేకాలు చేశారు. స్వామి సేవలో తరించి భక్తిపారవశ్యంలో మునిగారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందచేశారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


మల్దకల్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, సింగిల్ విండో అధ్యక్షుడు

మల్దకల్: రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం ఎంపీపీ రాజారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు సంబరాల ప్రాంగణంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. వరికి రూ 2040, మొక్కజొన్నకు రూ.1962 మద్దతు ధర నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యాకోబు, వైస్ ఎంపీపీ పెద్దవీరన్న, డీఎం భాస్కర్‌రెడ్డి, ఏఓ రాజశేఖర్, సీఈఓ కిరణ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకటన్న, నరేందర్, చంద్రశేఖర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, అజయ్, మధు, రాజు, విష్ణు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధరూరు: మండలంలోని నెట్టెంపాడులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, ఏపీడీ సరోజలు హాజరై రైతులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సీసీ నవీన్ కుమార్, సర్పంచ్ ఫాతిమా, కార్యదర్శి జ్యోతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

అయిజ: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డ్‌లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం రూ. 1962లకు మొక్కజొన్నను కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, విష్ణువర్ధన్‌రెడ్డి, వెల్ఫేర్ కమిటీ మెంబర్ జమాలుద్దీన్,మార్క్‌ఫెడ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


నెట్టెంపాడులో..


అయిజలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ నాగేశ్వర్‌రెడ్డి

వల్లూరును సందర్శించిన ఎమ్మెల్సీ చల్లా


వేణుగోపాలస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని వల్లూరును శుక్రవారం ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వేణుగోపాల స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు భాస్కర్ కుమారుడు ఉదయ్, స్వప్నల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు కిశోర్, రవి ప్రకాష్, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

మల్లమ్మకుంట రిజర్వాయర్‌ను రద్దుచేయాలి

శాంతినగర్: వడ్డేపల్లి మండలంలోని తనగల గ్రామ సమీపంలో నిర్మించనున్న మల్లమ్మకుంట రిజర్వాయర్‌ను రద్దుచేయాలని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని కోరుతూ గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. కర్నూలులోని ఎమ్మెల్సీ నివాసంలో శుక్రవారం రైతులు కలిశారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలో భాగంగా మల్లమ్మకుంట బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి ఇటీవల ప్రభుత్వం జీఓ విడుదల చేసిందని, రిజర్వాయర్ నిర్మిస్తే దళితుల భూములు ముంపుకు గురవుతాయని తెలిపారు. మల్లమ్మ కుంట రిజర్వాయర్ వల్ల రైతులకు నష్టం కలుగుతుందని వివరించారు. దళితులు భూములు కోల్పోకుండా న్యాయం చేయాలని ఎమ్మెల్సీని కోరారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో నర్సన్న, తిరుమలేష్, జయరాజు, ఎలియాజర్, పౌలు తదితరులు ఉన్నారు.

ఉండవెల్లి: మండలంలోని బొంకూరులో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో ముచ్చటించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను సర్పంచ్ శ్రీలత, గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీని నాయకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మాజీ టెంపుల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆదిశిలావాసుడి కల్యాణం


కల్యాణోత్సవంలో వేదపండితులు

మల్దకల్: ఆదిశిలా క్షేత్రం స్వయంభూ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణోత్సవం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కనుల పండువగా నిర్వహించారు. శుక్రవారం పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయ ఆవరణలోని కల్యాణ మండపంలో స్వామి వారి ఉత్సవమూర్తులకు వేదపండితులు, అర్చకులు పూజలు నిర్వహించి హోమాలు చేశారు. అంతకు ముందు స్వామి వారి ఉత్సవమూర్తులను ఊరేగించారు. స్వామివారి కల్యాణం తిలకించేందుకు వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. కల్యాణాన్ని హైదరాబాద్‌కు రాజ్‌కుమార్, రాఘురాం, పురుషోత్తమరావుల దంపతులు జరిపించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, అర్చకులు మధుసూదనాచారి, రమేషాచారి, రవిచారి, నాగరాజుశర్మ, చంద్రశేఖర్‌రావు, ధీరేంద్రదాసు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేవరకు పోరాడుతాం


మల్దకల్‌లో సమ్మె చేస్తున్న వీఏఏలు

మల్దకల్: సమస్యలు పరిష్కరించేవరకు పోరాడుతామని వీఓఏల సంఘం మండల నాయకులు బాషా, చంద్రాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వీఓఏలు నిరవధిక సమ్మెలో పాల్గొని నిరసన తెలిపారు. ప్రభుత్వం వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ.10 లక్షల ప్రమాదబీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గోవిందు, హనుమంతు, కృష్ణ, వెంకట్రాములు, అపర్ణ, నవీన, ఎస్తేర్, తిరుమలేష్, జనార్ధన్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

కేటీదొడ్డి: మండల కేంద్రంలోని వీఓఏలు చేస్తున్న సమ్మె శుక్రవారానికి 19 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆసంఘం మండల అధ్యక్షుడు తిమ్మప్ప మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రూ.26 వేల వేతనంతో పాటుగా ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఓఏలు కిరణ్, శ్రీనివాసులు, పావని, రవి, మహదేవ్, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

నేత్రాలను కాపాడుకుందాం


సాసనూలులో కంటి వెలుగును ప్రారంభిస్తున్న ఎంపీపీ స్నేహ


బల్గెరలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్‌లు

ఎర్రవల్లిచౌరస్తా: ప్రతిఒక్కరూ నేత్రాలను జాగ్రత్తగా కాపాడుకోవాలని ఎంపీపీ స్నేహ అన్నారు. శుక్రవారం ఇటిక్యాల మండలంలోని సాసనూలులో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లన్న, ఉప సర్పంచ్ పెద్ద వీరన్న, బాబురెడ్డి, సంజన్న, వైద్య సిబ్బంది ఉన్నారు.

గట్టు: కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ బాసు శ్యామల, సర్పంచ్ హనుమంతునాయుడులు కోరారు. శుక్రవారం బల్గెరలో కంటి వెలుగు శిబిరాన్ని వైద్యాధికారి సౌజన్యతో కలిసి వారు ప్రారంభించారు. తప్పెట్లమొర్సు, బల్గెర, ఇందువాసి గ్రామాల్లో కంటిపరీక్షలు నిర్వహిస్తునట్లు వైద్యాధికారులు తెలిపారు. మూడు గ్రామాల్లో మొత్తం 418 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 26 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. 31 మందికి కంటి అద్దాల కోసం ప్రతిపాదనలు పంపినట్లు వైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు తిమ్మప్ప, నర్సింహులు, సౌజన్య, బల్గెర ఎంపీటీసీ రూపవతి, సూపర్‌వైజర్లు మక్బూద్, స్వర్ణలత, బాలమ్మ, ఏఎన్ఎంలు రేష్మ, ఈశ్వరమ్మ, ఖేజీయా, కార్యదర్శి సురేష్, మాజీ సర్పంచ్ సామేలు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండలంలోని బైరాపురంలో కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ మహేశ్వరమ్మ, ఎంపీటీసీ జ్యోతిలీల శుక్రవారం ప్రారంభిచారు. శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొదటిరోజు 205 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు.

ఆశ కార్యకర్తలకు బ్యాగ్‌ల పంపిణీ



బ్యాగ్‌లు అందిస్తున్న భవిష్య సంస్థ ప్రతినిధులు

మానవపాడు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం భవిష్య భారత్ స్వచ్ఛంద, ఎస్‌బీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలకు డాక్టర్ రిజ్వానా తాస్విర్ అధ్యక్షతన బ్యాగ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది చంద్రన్న, సోని తదితరులు పాల్గొన్నారు.

స్వామివారికి ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలోని రంగనాథస్వామి ఆలయంలో బుద్ధ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం మంగళ వాయిద్యాల మధ్య పండితులు వేద మంత్రోచ్ఛరణలతో స్వామివారికి అభిషేకాలు చేశారు. భక్తులు గోవింద నామ స్మరణతో కార్యక్రమాన్ని వీక్షించారు. వేడుక అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు విష్ణునారాయణ, అర్చకులు గోవిందాచార్యులు, సురేష్ ఆచార్యులు, కన్నయ్యస్వామి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.